హైదరాబాద్ వార్త



# విద్యార్థులకు తప్పుడు సర్టిఫికెట్లు జారీ

**- వలస వచ్చిన వారికి కుల నిర్ధారణ సర్టిఫికెట్ చెల్లదని రద్దు చేసిన కెఎన్ఆర్‌యుహెచ్ఎస్**
**- బయటపడ్డ బండ్లగూడ మండల తప్పిదం**



ఫలక్‌నుమా వద్ద గల బండ్లగూడ తహశీల్ కార్యాలయం (ఫైల్)

**చాంద్రాయణగుట్ట, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** నీట్ యూజీ -2026ను సమస్యలు వెంటాడు తున్నాయి. పేపర్ లీక్‌కు తోడు ప్రస్తుతం ఫేక్ సర్టిఫికెట్ల వ్యవహారం తెరపైకి వచ్చింది. అయితే ఇది తెలంగాణ రాష్ట్రంలో బయటపడింది. కొంద రి తప్పిదాలు ఎంతో కష్టపడి చదివిన విద్యార్థు లు, తల్లిదండ్రులకు శాపంగా మారుతుంది. దీం తో నీట్ నిర్వహించే ఢిల్లీలోని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, తెలంగాణలో ఎంబిబిఎస్/బిడిఎస్ అడ్మి షన్ల ప్రక్రియను చూసే వరంగల్‌లోని కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్ ప్రతిష్ఠ మసక బారుతుంది. తద్వారా విద్యార్థు లు, తల్లిదండ్రులలో విశ్వాసం సన్నగిల్లుతుంది. మే 3న నిర్వహించిన నీట్ యుజి-2026 పరీక్ష పత్రం లీకైయ్యింది. ఇది ఎన్‌టిఎను, కేంద్ర ప్ర భుత్వాన్ని కుదిపేసింది. విద్యార్థుల ఆందోళనను గుర్తించిన ఎన్‌టిఎ జూన్ 21న రీ-నీట్ నిర్వహిం చిన విషయం తెలిసిందే. సుమారు 73వేల మం ది విద్యార్థులు పరీక్షకు హాజరైయ్యారు. ఎన్‌టిఎ జూలై 16న ఫైనల్ కీని వెబ్‌సైట్లో పెట్టింది. ఆ వెంటనే తుది ఫలితాలు విడుదల చేసింది. అఖి ల భారత కోటా కౌన్సిలింగ్ ఆగస్టు 4న, రాష్ట్ర కోటా కౌన్సిలింగ్ 13న ప్రారంభమై ఎంబిబి ఎస్/బిడిఎస్‌లలో క్యాట్ -ఎ, బి, కోటా పూర్తి చేసుకొని ఆఖరి రౌండ్‌కు సిద్ధమవుతుంది. ఈ క్రమంలో అందిన ఫిర్యాదులతో కెఎన్ఆర్‌యుహె చ్ఎస్ అంతర్గత విచారణలో ఎస్‌టి కేటగిరీలో కొంత మంది ఫేక్ సర్టిఫికెట్లు పెట్టినట్లు గుర్తిం చింది. ఈనెల 26న రాష్ట్రంలోని ఎస్‌టి కోటకు అనర్హులంటూ 37 మందితో ఒక జాబితాను వెబ్‌సైట్లో పెట్టారు. ఇందులో ఇప్పటికే 9 మంది విద్యార్థులలో పెజ్-1లో నల్గురు, పెజ్-2లో ఐదు మంది విద్యార్థులు వివిధ మెడికల్ కళాశాల లో సీటు పొందారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ సంచాలకులు ఇచ్చిన సమాచారం మేరకు (షెడ్యూల్డ్ ట్రైబ్ -ఎస్‌టి) వీరు ఇతర రాష్ట్రాల నుండి వలస (మైగ్రేట్) వచ్చినట్లు గుర్తించి, ఇక్కడి నిబంధనల మేరకు ఎస్‌టి కేటగిరీలోకి రారని స్పష్టం చేసింది. దీంతో కాళోజి వర్సిటీ తొమ్మిది మంది విద్యార్థులు ఎస్‌టి కోటలో సాధించిన సీట్లను రద్దు చేసి జనరల్ కేటగిరీగా పరిగణించింది. అయితే ఇక్కడ ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం బయట పెట్టింది. ఎవరెవరు విద్యార్థు లు ఏ మండలం నుండి ఎస్‌టి సర్టిఫికెట్ తీసు కువచ్చారో స్పష్టంగా పేర్కొంది. దీనిపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ లో భాగంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను సుదీర్ఘం గా చేపట్టిన వర్సిటీ ఆ సమయంలో ఎందుకు ఈ ఫేక్‌ను గుర్తించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. హైదరాబాద్ జిల్లా పాతబస్తీ బండ్లగూడ మండలం నుండి ఇద్దరు విద్యార్థులు ఎస్‌టి సర్టి ఫికెట్‌ను పొందారు. దీనిని నీట్ యుజి-2026లో, అడ్మిషన్ల ప్రక్రియలో అప్‌లోడ్ చేసిన ట్లు గుర్తించారు. సమీక్ష ఖంకురే ( స.నెం. సిఎన్‌డి 022531983557, తేది.09-04-2025), రాథోడ్ అజయ్ నాయక్ (స.నెం. సిఎన్‌డి 022531923831, తేది.02-04-2025)లు ఇద్దరు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారు. సుప్రీం కోర్టు 1990లో ఇచ్చిన తీర్పు ప్రకారం వీరు తెలంగాణలో వ్యక్తి గత లబ్ధి (ఎస్‌టి) పొందలేరంటూ స్పష్టంగా పేర్కొన్నారు. ఇది బండ్లగూడ మండలంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను తెలియజేస్తుంది. రెవెన్యూ అధికారు లు దరఖాస్తుదారుని పూర్వపరాలు పరిశీలించ కుండానే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారన్నదానికి ఇది ఉదాహరణగా చెబుతున్నారు. ఇప్పటికే ఈ మండలంపై పలు ఆరోపణలు వినిపిస్తున్న తర ణంలో ఫేక్ సర్టిఫికెట్ల జారీ నిజమనే రుజువు చే స్తుంది. అంతాకేకుండా పశ్చిమ బెంగాల్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పాతబస్తీలో నివసిస్తున్న వారికి సైతం తప్పుడు ధృవపత్రాలు జారీ చేస్తు న్నట్లు వస్తున్న ఆరోపణలు సత్యమనిపిస్తుంది. కాగా సంబంధిత సర్టిఫికెట్ల వివరాలు అందిన తరువాత విచారించనున్నట్లు బండ్లగూడ తహ శీల్దార్ కె.ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.

# నగరంలో 'గంజాయి పొగలు'



**-నిత్యం మత్తులో చిత్తవుతున్న యువత**
**-పార్కులు,నిర్మానుష్య ప్రాంతాలే అడ్డా**
**-పీల్చేవారిలో స్కూల్,కాలేజీ విద్యార్థులే అధికం**
**-వ్యసనంగా మారుతుండటంతో జీవితాలు నాశనం**

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** సిగరేట్..మద్యపానం విద్యార్థులకు ఫ్యాషన్‌గా మారింది. ఇది చాలదన్నట్లుగా ప్రస్తుతం వారు గంజాయి స్థాయికి చేరుకుంటున్నారు. ఇప్పటికే సిగరేట్ అలవాటు ఉన్నవారు ఆమత్తు చాలదన్న ట్లు సిగరేట్‌లోని పొగాకు పదార్థాన్ని తీసేసి దాం ట్లో గంజాయి నింపుకుని పీల్చుతున్నారు. పుస్త కాలు పట్టాల్సిన చేతులతో గంజాయి పీలుస్తూ ఆమత్తులో జోగుతున్నారు. అసమయంలో ఎవరైనా ప్రశ్నిస్తే వారికి కొట్టడానికి సైతం వెనకా డటం లేదు. ఎక్కడంటే అక్కడ...ఎప్పుడు కావా లంటే అప్పుడు అందుబాటులో ఉండటంతో గం జాయి వినియోగం రోజురోజుకూ అధికమౌతోం ది. యువకులే కాదు..విద్యార్థులు,అమ్మాయిలు సైతం గంజాయి మత్తులో తూగుతూ జీవితా లను నాశనయం చేసుకుంటున్నారు. ఇటీవల నగరంలోని పలుప్రాంతాల్లో దాడులు నిర్వహిం చిన పోలీసులకు ఒకే రోజు కోటికి పైగా విలువై న గంజాయి దొరికింది. దీన్ని బట్టి నగరంలో గంజాయి వినియోగం ఎంత ఉందో ఇట్టే అర్థమౌ తుంది. విద్యార్థులే లక్ష్యంగా కొన్ని ముఠాలు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. వైజాగ్ తదితర ప్రాంతాల నుండి గంజాయిని తీసుకువచ్చి శివారు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుని విద్యార్థులకు,యువకులకు సరఫరా చేస్తున్నారు.దీంతో ఈ మత్తుకు బానిసవుతున్న విద్యార్థులు డబ్బుల కోసం నేరాల బాట పడుతు న్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడౌతుంది. ఇటీవల ఎల్బీనగర్‌లోని వనస్థలిపురంలో గస్తీలో ఉన్నపోలీసుల గంజాయి పీలుస్తున్న ఓయువ కుడిని పట్టుకోగా ఇంటర్మీడియట్ చదువుతున్న అతడు గంజాయికి మత్తుకు బానిసై నేరాల బాట పట్టాడని తేలింది. ముఖ్యంగా బస్తీలు, కాలనీల్లో ని యువత నగరంలో గంజాయి బాటపట్టి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇందులో ఇంజనీరింగ్ వి ద్యార్థులు మొదటిస్థానంలో ఉండగా.. ఇంటర్మీడి యట్,డిగ్రీ విద్యార్థులు రెండో స్థానంలో ఉన్నారు.

**నైట్‌ఔట్ పేరు చెప్పి బయటికి..**

మత్తుకు అలవాటు పడిన యువత చాలా మంది తమ ఇండ్లలో నైట్‌ఔట్ పేరు చెప్పి బయటికి వస్తున్నారు. సాధారణంగా తల్లిదం డ్రులు నైట్‌ఔ ట్ అనగానే స్నేమితులతో చదువుకునేందుకు వెళ్తున్నట్లు భావిస్తున్నారు. కానీ..నైట్‌ఔట్ అంటే గంజాయి తాగిన తర్వాత రోడ్లపై షికారు చేయ డం, నిర్మానుష్య ప్రాంతాల్లో రాత్రిపూట ఎవరైనా ఒంటరిగా కనపడితే వారిని దోచుకోవడం చేస్తున్నారు. ఇలా చాలా మంది యువకులు రాత్రి 10గంటల తర్వాత నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాల్లో సంచరిస్తుననట్లు తెలుస్తుంది.

**పార్కులు,నిర్మానుష్య ప్రాంతాలే అడ్డాలు..**

శివారు ప్రాంతాల్లోని పార్కులు,చెరువులు, గుట్టలను యువత అడ్డాలుగా చేసుకుని అక్కడ గంజాయిని సేవిస్తున్నారు. గంజాయిని సిగరేట్ల లో నింపుకుని వాటిద్వారా మత్తును ఆస్వాధిస్తు న్నారు. ఆసమయంలో స్థానికులు ఎవరైన వెళ్ళి మీరు ఏం చేస్తున్నారు..అని ప్రశ్నించినా వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. చాలా మంది చదువుకోవడం కోసం నగరానికి వచ్చి..శివారు కాలేజీల్లో చేరి ఆతర్వాత చదువును పక్కన పడేసి గంజాయి దమ్ములను పీలుస్తూ విద్యాభ్యా సాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు కళాశాల విద్యార్థులపై నిరంతరం నిఘా పెడుతూ వారుదారి మళ్లకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

**ఒక్కసారి పీల్చారంటే...**

గంజాయి ఆకును ఒక్కసారి పీల్చామంటే దానికి దూరం కావడం కష్టం. ప్రతి వ్యక్తి శరీరంలో ఆల్కహాల్ ఎంతఅవసరమో అంతే ఉండాలి. అవసరమైన దానికంటే ఎక్కువ డ్రగ్స్ తీసుకునే వారి ఆయుష్షు రోజురోజుకూ తగ్గిపోతుంది. అంతేకాకుండా సమయానుకూలంగా మత్తుకావా లనే కోరిక పుడుతుంది. ఏదేని మత్తు దొరకని సమయంలో దీనికి అలవాటుపడిన వారు విచక్షణ కోల్పోయి ఎదుటివారిపై దాడి చేసే ప్రమాదం లేకపోలేదు. అంతేకాకుండా సైకోగా మారే అవకాశం ఉంది.

# పేదల కన్నీటికి విలువ కట్టలేం..

**-ఏడాదిలోపు ఇందిరమ్మ ఇళ్లతాళాలు అందిస్తాం**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



**గోషామహల్,సెప్టెంబర్ 29ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టం తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వమని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద కుటుంబాలకు సొంతింటికి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టా త్మకంగా చేపడుతున్నామని తెలంగాణ రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.నాంపల్లి నియోజవ ర్గంలోనిరెడ్‌హిల్స్‌లో మంగళవారం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు మాజీద్‌హుస్సేనీ,మంత్రిఅజారుద్దీన్,రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ హౌజింగ్ డైరెక్టర్ విపి గౌతమ్,జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాతో కలిసి శంఖుస్థాపన చేశారు.ఈసందర్భంగా ఆయన మా ట్లాడుతూ మహానగరంలో ఒక్కొఎకరం భూమి,విలువ 200కోట్ల నుంచి 250 కోట్ల ఉన్నప్పటికి పేదవాడికి సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేదితమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.పారదర్శకంగా నిర్వహించిన డ్రాలో 480లో మంది లబ్దిదారులను ఎంపికచేశామన్నారు.మిగిలిన వారికి రెండో,మూడో,నాలుగో విడతల్లోనూ ఇళ్లు అందిస్తామన్నారు.ఈ ప్రాంతంలో20 నియోజకవర్గంలో భూములను గుర్తించామని,సుమారు 16-17 ప్రాంతాలల్లో టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు.త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఏడాదిలోపు ప్రస్తుతం నిర్మిస్తున్నఒక్కో అపార్ట్‌మెంట్ విలువ సుమారు 80లక్షల నుంచి కోటి వరకు ఉంటుందని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఏడాదిలోపు నిర్మాణాలు పూర్తి చేసి,ఇదే వేధిక నుంచి లబ్దిదారులకు ఇంటితా ళాలు అందిస్తామని హామి ఇచ్చారు.గతంలో మాదిరిగానే కేవలం సర్టిఫికెట్లు ఇచ్చి వదిలివేయకుండా అవసరమైతే పిల్లల,చదువులు,వివాహాలు,వంటి కు టుంబ అవసరాల కోసం రుణం పొందే అవకాశం ఉండేలా ఇళ్లను రూపాయి కమీషన్ లేకుండారిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా నేరుగా లబ్దిదారుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించే చర్యలు తీసుకుంటామన్నారు.టవర్స్‌లో నివసించే కుటుంబాలకు డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికా రులను అక్కడిక్కడే అదేశించారు.నిర్మాణ ప్రాంతంలోని డ్రైనేజీని మెయిన్ ట్రంక్‌లైన్‌కు అనుసంధానం చేసే భాధ్యతనుహౌజింగ్ శాఖ తీసుకుంటుందని తెలిపారు.నగరానికి దూరంగా ఇళ్లు కట్టి పేదలను ఇబ్బంది పెట్టమని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు.గత ప్రభుత్వాలు నగరంలో పేదలు నివసించే ప్రాంతాలకు 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఇండ్లు నిర్మించి ఇవ్వడం ద్వారా జీవనోపాధి కోసం వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మం త్రి విమర్శించారు.కుటుంబాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇళ్ల నిర్మాణం ప్రాంతాలను ఎంపిక చేస్తున్నామని చెప్పారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# దసరాకు మరో రెండు చెరువులు..

**-తమ్మిడి కుంట, సున్నం చెరువు..సిఎం చేతుల మీదుగా ప్రారంభం**
**-అభివృద్ధి పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్**
**-చెరువుతోపాటు పరిసరాలు అభివృద్ధి చేయాలని సూచన**



సున్నం చెరువు వద్ద పనులను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్

**హైదరాబాద్,సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** సున్నం చెరువుతో పాటు తమ్మిడికుంట పరిసరాలను అభివృద్ధి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. చెరువుల్లో పూడిక పూర్తి స్థాయిలో తొలగించడంతో పాటు లోతు పెంచడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్ చెరువుల చెంత చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని సూచించారు. చెరువుల చుట్టూ బలమైన ఫెన్సింగ్, చ ట్టూ పాత్‌వే, గ్రీనరీ పెంచే పనులను మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. దసరా పండగ రోజుల్లో ఈ రెండు చెరువులను ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో చెరువుల అభివృద్ధిని సమీక్షించారు. సున్నం చెరువు ఇన్‌లెట్ కాలువతో పాటు.. అక్కడ కల్వర్టు నిర్మించి రహదారి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. గాయత్రినగర్, బోరబండ ప్రాంతాల నుంచి చెరువుకు వచ్చే దారుల ను కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. చెరువు అభివృద్ధితో పాటు.. పరిసరాలను కూడా సుందరంగా తీర్చిదిద్దాల్సినవసరం ఉందన్నారు. సున్నం చెరువుకు ఆనుకుని ఉన్న ఆంజనేయ గుడి అభివృద్ధిని కూడా పరిశీలించారు. ఒకప్పటి సున్నం చెరువుకు నేటికీ ఎంతో మార్పు కనిపించిందని.. స్థానికు లు ఈ సందర్భంగా కమిషనర్‌ను కలసి అభినందించారు. పూర్తి స్థాయిలో నీరుంటే మరింత నయనమనోహరంగా ఉండేదని పేర్కొన్నారు. ఎన్నో ఆటం కాలను, అవరోధాలను అధిగమించి చెరువును ఇంత సుందరంగా తీర్చిదిద్దిన హైడ్రాకు అభినందనలు తెలిపారు. ఎన్ కన్వెన్షన్‌ను తొలగించి తమ్మిడి కుంటను అభివృద్ధి చేసిన తీరును కూడా పలువురు ఈ సందర్భంగా మెచ్చు కున్నారు. త్వరలో ప్రారంభానికి సిద్ధం చేస్తున్న ఈ రెండు చెరువుల చెంత చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.. సీఎంసీ కమిషనర్ సృజన సమీక్షించారు. సీఎంసీ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షలో సీఎంసీ, హైడ్రా అధికారులు కూడా పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవాల్లో షీ టీమ్స్ అదుపులో 2,935 పోకిరీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త**

గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని ఈవ్‌టీజింగ్, ఇతర ఆక్షేపణీయ కార్యకలాపాలకు పాల్పడిన 2,935 మంది పోకిరీ లను షీ టీమ్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 14వ తేదీ నుండి 26 వరకు జరిగిన గణేష్ ఉత్సవాలలో మహి ళలు,యువతులపై ఈవ్‌టీజింగ్, వేధింపుల ఘటనలను నిరోధిం చడానికి 'షీ టీమ్స్' పోలీసు బృందాలను ఖైరతాబాద్ మహా గణపతి, బాలాపూర్ గణేష్ మంటపాల వద్ద భారీగా మోహ రించారు. ఈ సందర్భంగా మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించి నవారి 2,935మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 858 మందికి తగిన విచారణ అనంతరం కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించి వదిలిపెట్టారు. 69 మందికి శిక్ష పడింది. వీరిలో 24 మందికి రూ.1,050లు జరిమానా, 40 మందికి సామాజిక సేవతో పాటు రూ.1,050లు జరిమానా, 5 మందికి జరిమా నాతో పాటు జైలు శిక్ష విధించబడింది. మహిళలు, యువ తులపై వేధింపులను అరికట్టడానికి ఖైరతాబాద్, బాలాపూర్ గణేష్ ఉత్సవాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు నగర అదనపు పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు.రద్దీ ప్రాంతాలు నిమ జ్జన మార్గాలలో షీ టీమ్స్ చురుగ్గా వ్యవహరిస్తూ నిరంతర ని ఘా ఉంచామని ఆయన వెల్లడించారు.

**ఉత్సవాలలో 1,917మంది అనుమానితులపై తనిఖీ...**

గణేష్ ఉత్సవాల్లో హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్,డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 25 ప్రత్యేక నేర నిరోధక బృం దాలను రంగంలోకి దించారు. ఖైరతాబాద్ బడా గణేష్, బాలా పూర్ గణేష్, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ మార్గ్ మరి యు ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లోని ప్రధాన రద్దీ ప్రదేశాల లో ఈ ప్రత్యేక బృందాలు 1917 మంది అనుమానిత వ్యక్తులను తనిఖీ చేశాయి. పాత నేరస్థులు,గతంలో నేరచరిత్ర కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచారు. అనుమానాస్పద కదలికలు కలిగిన వ్యక్తులను గుర్తించడానికి సాదా దుస్తులలో ఉన్న పోలీసు సిబ్బందిని మోహరించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, జేబుదొంగతనాలు మరియు ఇతర ఆస్తి సంబంధిత నేరాలను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశం. తనిఖీల్లో పట్టుబడిన 1917 మంది అనుమానితులలో 31 మందిని లోతై న విచారణ చేయగా, వీరిలో 10 మందికి పూర్వ నేర చరిత్ర ఉన్నట్లు తేలింది. ఈ 31 మంది వ్యక్తులపై సమగ్ర విచారణ పూర్తయిన తర్వాత, తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఆయా వ్యక్తులను సంబంధిత లోకల్ పోలీస్ స్టేషన్లకు అప్పగించారు.

## పట్టణ సమస్యలకు వినూత్న పరిష్కారాలు

**టివర్క్స్‌తో సిఎంసి అవగాహన ఒప్పందం**



టివర్క్స్‌లో వివిధ ప్రాజెక్ట్‌లను పరిశీలిస్తున్న సిఎంసి కమిషనర్ సృజన

**హైదరాబాద్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** పట్టణ సమస్యలకు సాంకేతిక ఆధారిత పరిష్కారాలను అభి వృద్ధి చేసేందుకు టివర్క్స్‌తో సైబరాబాద్ మున్సిపల్ కార్పొ రేషన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు మంగళవారం కమిషనర్ జి. సృజన ముగ్గురు జోనల్ కమి షనర్లు, అదనపు కమిషనర్, చీఫ్ ఇంజనీర్‌లతో కలిసి టివర్క్స్‌ను సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ రూ పొందిస్తున్న వినూత్న ప్రాజెక్టు లు, ప్రోటోటైపులు స్టార్టప్ కార్యక్రమాలను పరిశీలించారు. ఈభాగస్వామ్యంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న పలు సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై చర్చించారు. ముఖ్యంగా వినూత్న స్ట్రీట్ ఫర్నిచర్, ప్రజలకు అనుకూలమైన పబ్లిక్ యూరినల్స్,గుంతల మరమ్మతులు , రహదారుల నిర్వహణ, దోమలు, వెక్టర్ ని యంత్రణ, పారిశుధ్యం, ఇతర క్షేత్రస్థాయి మున్సిపల్ అవసరాలు అలాగే ఎత్తైన భవ నాల్లో అగ్నిప్రమాదాల నియం త్రణ, రీసైకిల్ చేయగల పదార్థాలు, ద్రవ వ్యర్థాల శుద్ధి వంటి అంశాలకు సంబంధించిన సాంకేతిక పరిష్కారాలను కూడా కమిషనర్ పరిశీలించా రు.పట్టణంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు ఆచరణాత్మక పరిష్కారాన్ని రూపొందించి, దా నికి ప్రోటోటైప్ అభివృద్ధి చేసి, క్షేత్రస్థాయిలో పరీక్షించి, సమర్థవంతంగా పనిచేసే పరిష్కా రాలను విస్తృత స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని కమిషనర్ సృజన తెలిపారు.

## ఆరు వేల గజాల పార్కును కాపాడిన హైడ్రా

**హైదరాబాద్, సెప్టెంబరు 29,ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం కుందన్‌పల్లి గ్రామ పరిధిలోని టీపీఎస్ చాముండిపట్నం కాలనీలో 7200ల గజాల భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. 1983లో వేసిన ఈ లే ఔట్‌లో పార్కు కోసం 6 వేల గజాల స్థలాన్ని, మార్కెట్ కోసం రెండు ప్రాంతాల్లో 600ల గజాల చొప్పున మొత్తం 1200ల గజాల స్థలాలను కేటాయించారు. ఇలా మొత్తం 7200ల గజాల స్థలాన్ని కబ్జా చేసేందుకు అక్కడ వ్యక్తులు ప్రయత్నించారు. ప్రీకాస్ట్ వాల్స్ నిర్మించి వారి ఆధీనంలో పెట్టుకున్నారు. ఆఖరుకు గణేష్ విగ్రహాన్ని కూడా పెట్టడానికి అనుమ తించలేదు. పార్కుతో పాటు.. మార్కెట్ల కోసం కేటాయించిన స్థలాలను ప్లాట్లుగా మార్చే శారు. ఇదే విషయమై చాముండి పట్నం కాలనీ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల వివరాలను తెలుసుకుంది. లే ఔట్ ప్రకారం 6000 గజాల స్థలం పార్కుకోసం కేటాయించినదిగా రెండు చోట్ల 600ల గజాల చొప్పున మార్కెట్ల(ప్రజావసరాలకు)కు కేటాయించి స్థలాలుగా గుర్తించింది. ఈ మేరకు మంగళవారం ఆక్రమణలను తొలగించింది. హైడ్రా పరిరక్షించిన స్థలాలుగా పేర్కొంటూ బోర్డులు పెట్టడంతో పాటు..ఫెన్సింగ్ వేసింది. దీంతో అక్కడి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. దశాబ్దాల పోరాటం హైడ్రాతో ఫలించిందని పేర్కొన్నారు.

## నాచారం సర్కిల్‌లో కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తనిఖీలు



అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** పారిశుద్ధం, ఆక్రమణలు, దోమల నియంత్రణ, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి ప్రజలకు పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షిత రహదారులు, మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేయాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాచారం సర్కిల్ పరిధిలో విస్తృతంగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించిన ఆయన పారిశుద్ధం, అనధికార నిర్మాణాలు, సీసీ రోడ్లు, దోమల నియం త్రణ, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్షించారు.వ్యర్థాలు, ఆక్రమణల తొలగింపుఅన్నపూర్ణ కాలనీలో పేరుకుపో యిన అనధికార నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను వెంట నే తొలగించాలని ఆదేశించారు. ప్రజల రాకపోకలకు అడ్డుగా ఉన్న ర్యాంపులు, ప్లాంటర్ బాక్సులను తొల గించి రహదారి మార్జిన్లను సక్రమంగా ఉంచాలని సూచించారు. వేలాడుతున్న వైర్ కేబుళ్లను గుర్తించి సం బంధిత విభాగాలతో సమన్వయంతో చర్యలు చేప ట్టాలన్నారు.పాత మీర్‌పేట్‌లో ఇళ్ల ముందు అనధికా రికంగా నిర్మించిన ర్యాంపులను పరిశీలించిన కమిషనర్ ప్రజా స్థలాలకు ఆటంకం కలిగించే ఆక్రమణలను గుర్తిం చి నిబంధనల ప్రకారం తొలగించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను ఆదేశించారు.

**రోడ్ల పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం.**

నరసింహనగర్‌లో ప్రతిపాదిత సీసీ రోడ్డు పనులకు గుర్తించిన ప్రాంతాలను పరిశీలించి, అవసరమైన మౌ లిక వసతుల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఎర్రకుం టలో జరుగుతున్న యాంటీ లార్వా కార్యక్రమాన్ని పరి శీలించిన ఆయన దోమల వృద్ధికి అనుకూల ప్రాంతాల ను నిరంతరం గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొన సాగిస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.స్నేహపురి కాలనీ, హబ్సిగూడలోని ఫ్రీ లెఫ్ట్ ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్.. జంక్షన్ల వద్ద ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసి వాహనాల రాకపోకలు సాఫీగా సాగేలా చర్యలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు.పారిశుద్ధం, వ్యర్థాల నియంత్రణ, ఆక్రమణల తొలగింపు, దోమల నియంత్రణ, రహదారి అభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ అంశాల్లో సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వెంటనే పరిష్కరించాలని కమి షనర్ స్పష్టం చేశారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన, సౌకర్య వంతమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

## ఎటీఎం చోరీకి యత్నం..

**దుండిగల్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త**

గండిమైసమ్మలోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో చోరీకి యత్నించిన నిందితు డిని దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశా రు. కాకినాడ జిల్లాకు చెందిన ఉండ్రా సపు వీరబాబు (26) ప్రస్తుతం సూరా రంలో నివాసం ఉంటున్నట్లు పోలీసు లు తెలిపారు. సెప్టెంబర్ 27న తెల్లవా రుజామున ఏటీఎంలోకి ప్రవేశించిన నిందితుడు యంత్రాన్ని ధ్వంసం చేసి చోరీకి ప్రయత్నించాడు. ఉదయం బ్యాంకు అధికారులు ఘటనను గుర్తించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మేడ్చల్ రోడ్డు లోని బీఆర్ఎస్ భవన్ సమీపంలో వీర బాబును పోలీసులు అదుపులోకి తీసు కున్నారు. అతడి నుంచి సుత్తి, కట్టింగ్ మెషీన్, రెండు స్క్రూడ్రైవర్లు, ఇనుప రాడ్, వైర్ కట్టింగ్ ప్లయర్తో పాటు నేరా నికి ఉప యోగించిన మారుతి సుజుకి కారును స్వాధీనం చేసుకున్నారు. భద్ర తా సిబ్బంది లేని ఏటీఎంలను లక్ష్యం గా చేసుకుని ముందస్తు ప్రణాళికతో చోరీలకు పాల్పడేందుకు ప్రయత్నిం చేవాడని పోలీసులు తెలిపారు. మేడ్చల్ డివిజన్ ఏసీపీ శంకర్ రెడ్డి పర్య వేక్షణ లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయు డు ఆధ్వర్యంలో కేసును ఛేదించారు.

